

# నీ వెనక నేనున్నా!

అడల్ట్స్ ఓన్లీ కథ!

**అగస్త్యప్రగడ హేమంత**

''శృంగారం వల్ల అ ) అనర్థాలే. అందునా అందం ఆకర్షణలున్న ఆడదానిచేతిలో శృంగారం ఓ ధ్వంసాకాస్త్రం. అందుకే ఆడవాళ్లన్నా, 'అంగుజుకేళి' అన్నా నాకు చచ్చేంత యం. నాకు, నాకేమీ చేతకాదు. నేనెందుకూ పనికిరాను. నేను ఉత్తి అసమర్థ ణ్ణి. అప్రయోజకుణ్ణి. నీ జాతకం చాలా బలమైందనీ. నన్ను నీ భర్తని చేస్తే ు ప్రయోజకుణ్ణి అవుతాననీ మావాళ్లంతా కలిసి బలవంతంగా నన్ను ఒప్పిం ఈ పెళ్లి చేశారు. పేరుకి నేను నీకు మొగుణ్ణే. కానీ నాకంటూ 'ఏదీ' రాదు. న్ను క్షమించు.''

తొలిరేయి...

తెల్లచీరలో మల్లెపూల జడతో మనసునిండా మధురోహల్తో స్వాతివాన చినుకు కోసం ఆశా ఎదురుచూస్తున్న చకోరంలా పూలపాన్పు మీద కూర్చుని సిగ్గుల్లో మునిగితేలుతున్న భార్యముందు దోషిలా తలొంచుకు నిలబడీ, నీళ్ళు నిండిన కళ్లతో, నిస్సహాయమైన గొంతుతో ఓ భర్త చెప్పిన మొట్టమొదటిమాటలివి.

ఆ మాటల్ని వింటున్న ఆమె అదిరిపడింది. ఆ క్షణంలో ఆమె మనసు ఉవ్వెత్తున ఎగసి ఉద్వేగంతో ఎగిరొచ్చి కరకుశిలను ఢీకొట్టి ఉత్తరక్షణంలో చెల్లాచెదురైన ఉత్తుంగతరంగంలా ముక్కలు ముక్కలైపోయింది. గుండె ఆగినంత పనయింది. నోటమాటరాలేదు. నిలువెల్లా చెమటలతో ఒంగిపోతూ, ఒణికిపోతూ, మంచాన్ని ఆసరాగా చేసుకుని నిలబడడానికి విశ్వప్రయత్నం చేస్తున్న భర్త విపిన్‌ని చూస్తుంటే ఆమెకి నవనాడులూ కృంగిపోయాయి. క్షణం క్రితం అతను చెప్పిన ఆ మాటలకంటే తన నెత్తిన నిప్పులు కురిపించే ఒక పిడుగో... అణ్వస్త్రమో పడుంటే ఇంతకంటే హాయిగా ఉండేదేమో! అనిపించిందామెకి.

మెల్లగా కళ్లెత్తి తేరిపారచూసిందతన్ని. ఆరడుగుల రూపం, అందుకు తగ్గ పర్సనాలిటీ, గంభీరమైన స్వరం, చూడడానికి మన్మధుడికి తమ్ముడిలా, మూర్తీభవించిన మంచితనంలా కనిపించాడతను. 'పెళ్లిచూపుల్లో ఈ రూపాన్ని చూసే మోసపోయాను' మనసులోనే అనుకుంటూ గాఢంగా నిట్టూర్చింది. చిత్రంగా..ఆ క్షణంలో ఆమెకి మనసులో అంతులేని వేదన సుడులు తిరుగుతున్నా ఏడుపు మాత్రం రాలేదు.

''నాకు తెలుసు ధీరజా! ఈ విషయం చెప్పగానే నువ్విలా షాకవుతావని. కానీ ఏం చెయ్యను? నా బాధ అలాంటిది. అక్కడికీ పెళ్లిచూపులనాడే ఈ విషయం నీతో చెప్పాలనుకున్నాను. కానీ మా పెద్దలు నాకు అవకాశం ఇవ్వలేదు'' ముభావంగా ఉండిపోయిన ఆమెకి సంజాయిషీ ఇచ్చాడు.

మరోసారి అదిరిపోయింది ధీరజ. 'అంటే...ఈ నిజం మీ పెద్దలకి ముందే తెలుసా'' అక్షరమక్షరం కూడబలుక్కుంటూ అడిగింది.

''తెలుసు. నేనే చెప్పాను. పెళ్లి వద్దని కూడా చెప్పాను. అయినా వాళ్ళు వినిపించుకోలేదు'' మెల్లగా చెప్పాడు.

జరిగిన మోసం తల్చుకుంటుంటే ధీరజ మనసు విలవిల్లాడిపోయింది. 'అతని రూపం చూసి తామంతా మోసపోతే..నిజాన్ని కప్పిపుచ్చి విపిన్‌ని తనకి అంటగట్టి ఆ విధంగా అతని తల్లిదండ్రులు తమ కుటుంబాన్నే మోసగించారు. ఎంత ఘోరం!' అనుకుంటూంటే గుండె మండిపోయింది. 'అయిపోయింది. తన జీవితం మొత్తం పెళ్లి అనే ఓ సంఘటనతో, తాళి అనే ఓ తాడు ముక్కతో సర్వనాశనం అయిపోయింది. విధి' విపిన్ రూపంలో తన జీవితాన్నే కాలరాసేసింది. ఇక తన కంటూ ఏం మిగల్లేదు. భవిష్యత్ అనే బూడిదకుప్పల్లో తనేం ఏరుకోగలదు?' ఆలోచిస్తుంటే ధీరజకి తలగిర్రున తిరిగింది. మరుక్షణం ఆమెకి స్పృహ తప్పింది.

★ ★ ★

''ధీరజా... ధీరజా...'' ఎవరో తట్టి లేపుతున్నట్టు అనిపిస్తే బలవంతాన కళ్ళు తెరిచింది. ఎదురుగా విపిన్! అతని ముఖంలో ఆందోళన కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. అతన్ని చూస్తుంటే ఆమెకి అసహ్యం వేసింది. దాన్ని బయటకి కనపడనీయకుండా చటుక్కున కళ్ళు మూసుకుంది.

ఆమె కళ్ళు మూసుకోవడం చూసి అతను కంగారు పడ్డాడు. ''ఏమైంది ధీరజా...కళ్ళు తెరువ్...ప్లీజ్!'' ఆందోళనగా పిలిచాడు.

ఆ స్వరంలోని ఆర్తి ఆర్ద్రంగా ఆమె మనసుకి తాకింది. మెల్లగా కళ్ళు తెరిచి విపిన్ ముఖంలోకి చూసింది. అతని కళ్లలో అదోరకం బేలతనం. ఆమె మనసెందుకో కలవరపడింది.

''ఏమిటి? ఏమైంది నాకు?'' మంచం మీద లేచి కూర్చుంటూ అడిగింది.

''ఏమో! ఉన్నట్టుండి పడిపోయావు. అరగంట పైనే అయింది, అప్పట్నుంచీ నీ కాళ్ళూ చేతులూ రుద్దుతూనే ఉన్నాను. ఏమైంది నీకు?'' కంగారుగా తిరిగి ఆమెనే ప్రశ్నించాడతను.

ధీరజకి జాలేసింది. కానీ ఏం చెయ్యగలదు? అందుకే నిస్సహాయంగా ఓ నిట్టూర్పు విడిచింది.

''ఇదుగో..ఈ పళ్ళు తిని కాసిని పాలుతాగు. నీరసం తగ్గుతుంది'' అరటిపండు ఒలిచి ఆమె నోటికి అందిస్తూ అన్నాడతను.

ధీరజకి తినబుద్ధి కాలేదు. కానీ విపిన్ మరీ మరీ బలవంతం చేయడంతో రెండుపళ్ళు తిని పాలు తాగింది. తన గురించి అంతగా కంగారుపడుతున్న అతన్ని చూస్తుంటే గిల్టీగా అనిపించింది. ఆ క్షణంలో ఆమె ఒకటే అనుకుంది. ''అతను నిజాయితీగా నిజం చెప్పాడు కనుక తనకి తెలిసింది. లేకపోతే తన బతుకు సాగినంత కాలం దాగుడుమూతలాట అయ్యేది! ఓ విధంగా అతను తనని మోసం చెయ్యాలని అనుకోనట్టే! ఏం చెయ్యాలనేది తర్వాత నెమ్మదిగా ఆలోచించుకోవచ్చు. అందాకా తను మాత్రం ఇతన్ని ఏ విధంగానూ బాధపెట్టకూడదు..'' అని! అప్పుడు ఆమె మనసు తేలికపడింది.



''పాలన్నీ నేనే తాగేశాను. మీరు కనీసం స్వీటన్నా తినండి'' ఓ లడ్డూ తీసి అతనికి అందిస్తూ అంది.

''నేనంటే నీకు అసహ్యం వేయడంలేదూ!'' అడిగాడు.

''లేదు'' అన్నట్టుగా తల అడ్డంగా తిప్పిందామె.

''ఎందుకనీ?'' ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

''ముందే మీరు నాకు నిజం చెప్పాలనుకున్నారు. కుదర్లేదు. అది నా దురదృష్టం. ఇప్పుడు నిజం చెప్పేశారు. ఇది మీ మంచితనం. అందుకే మీ మీద నాకు కోపం లేదు'' చిరునవ్వుతో చెప్పింది.

ఆ మాటలకి అతని ముఖం దివిటీలా వెలిగిపోయింది. ఆ సంతోషంలో చేతిలో ఉన్న లడ్డూతో నోరు తీపి చేసుకున్నాడు.

''అసలు ఆ విషయం ఎలా తెలిసింది?'' అతని ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగింది ధీరజ.

''ఏ విషయం?'' అయోమయంగా అన్నాడు.

''అదే.. మీరు అసమర్థులు అన్న విషయం''

ఆ ప్రశ్నకి అతని ముఖం చిన్నబోయింది. ''ఆమె'' చెప్పింది నిట్టూరుస్తూ అన్నాడు.

''ఆమె... అంటే ఎవరు?'' అడిగింది.

పెద్దవాళ్ళు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని తెలిసి ఎక్స్‌పీరియన్స్ కోసమని ఒక వేశ్య దగ్గరికి వెళ్లడం, అక్కడ ఫెయిల్ కావడం, దాంతో ఆమె తనని ఈసడించుకోవడం, అన్నీ వివరంగా చెప్పాడు.

అసలు విషయం అర్థమయ్యేసరికి అదిరిపడింది ధీరజ. అది భయంతో కూడిన అదిరిపాటు కాదు, తను అతన్ని అనవసరంగా అపార్థం చేసుకుందన్న అపరాధ భావంతో కూడిన అదిరిపాటు.

నిజానికి విపిన్ చాలా సెన్సిటివ్. పైగా చిన్నప్పట్నుంచీ అన్ని విషయాల్లోనూ మొదటి ప్రయత్నంలోనే విజయాల్ని కైవసం చేసుకుంటూ వచ్చిన వ్యక్తి. అలాంటివాడు భయం వల్లనో, కొత్త వల్లనో ఒక వేశ్య దగ్గర ఓడిపోయాడు. తొలిసారి ఓటమి, ఆ క్షణంలో ఆమె అన్న మాటలూ అతని ఆత్మవిశ్వాసాన్నే దెబ్బతీశాయి. విజయానికి మాత్రమే అలవాటు పడ్డ అతనికి ఓటమి భరించరానిదైంది. అసలు విషయం అర్థమైన తర్వాత ధీరజకి ఎగిరి గంతులేయాలనిపించింది. ఆనందం పట్టలేక చేతులు చాచి విపిన్‌ని గట్టిగా వాటేసుకుని అతన్ని ముద్దుల్లో ముంచెత్తింది. ఈసారి అదిరిపోవడం విపిన్ వంతైంది. రెండు నిముషాలకి ఆ భావావేశంలోంచి బలవంతాన బయటపడింది ధీరజ.

''ఇకనుంచి మనం భార్యాభర్తలం కాదు. స్నేహితులం. సరేనా!'' భర్త ముఖంలోకి చూస్తూ హుషారుగా అడిగింది. 'సరే' అన్నట్టుగా తలూపాడు. ఆ వెంటనే ప్లేట్లో ఉన్న స్వీట్లు తీసి అతనికి కొసరి కొసరి తినిపించింది. ఫ్రూట్స్ ముక్కలు అతని నోటికి అందించింది.

''ఇదేవిటి'' ఆశ్చర్యంగా అడిగాడు విపిన్.

''ఫ్రెండ్స్ ఇలా కూడా ఉండొచ్చు'' చెప్పిందామె.

''ఈరోజునుంచీ మీరేం చెప్పినా నేను వింటాను. అలాగే నేను చెప్పేది కూడా మీరు వినాలి. ఏం?'' అడిగింది. అతను కాదనలేదు.

## సిమ్రాన్... సిమ్రాన్!

ఆమధ్య సిమ్రాన్-కమల్ హాసన్ పెళ్లి వార్త గుప్పుమని చల్లగా చల్లారిపోయింది. మళ్లీ ఇప్పుడు కొత్తగా ఆ సంగతి హాట్ హాట్‌గా వినిపిస్తోంది. ఇటీవల [illegible]వేలీ ర్యాలీకి కమల్-సిమ్రాన్‌లు కలిసి ఒకే కారులో వెళ్లడం ఇందుకు నిదర్శనం అంటున్నారు సినీజనాలు. కమల్‌తో వున్న సారిక విడాకుల కేసు ముగియగానే సిమ్రాన్-కమల్ పెళ్లి చేసుకుంటారని మరోసారి గట్టిగా వినిపిస్తోంది. అన్నట్టు సారిక అసలు పేరు కూడా 'సిమ్రాన్'ట. ఓ సిమ్రాన్‌కి గుడ్‌బై చెప్పేసి మరో సిమ్రాన్‌ని పెళ్లాడతాడా కమల్?

తినడం పూర్తయిన తర్వాత అతను గుడ్‌నైట్ చెప్పి మంచం మీద వాలిపోయి నిద్రకి ఉపక్రమించింది.

కాలగర్భంలో వారం గడిచిపోయింది. ఈవారం రోమా విపిన్, ధీరజల మధ్య చనువు పెరిగింది. ఆమె సాన్నిహిత్యం వల్ల అతనికి ఆడవాళ్ల విషయంలో ఉన్న భయాలు కొన్ని తగ్గాయి. ఇప్పుడు ధీరజని దగ్గరికి తీసుకున్నా, ఆమెని తాకుతున్నా మునుపటిలా అతనికి శరీరమంతా వణకడం, చెమటలు పట్టడం వంటివి జరగడంలేదు సరికదా ఏదో వింత హాయి కలుగుతోంది.

ఆరోజు పార్క్‌లో కూచుని పల్లీలు వల్చుకు తింటూ మధ్యలో యధాలాపంగా అడిగినట్టు అడిగింది ధీరజ "నాకో ముద్దు కావాలి" అంటూ.

ఆ మాట వింటూనే అదోలా అయిపోయాడతను. "నాకు..రాదేమో! ఫెయిలవుతానేమో!" అన్నాడు సందేహంగా.

"ఏమీ కాదు....ముద్దు పెట్టుకోవడం చాలా ఈజీ! ఎంత ఈజీ అంటే అటు చూడండి" చెబుతూనే ఆ పక్కనే ఉన్న ఓ పొద వైపు చూపించింది.

అక్కడ ఓ యువజంట ముద్దులలో హద్దులు మర్చిపోయి పరవశంలో తేలియాడుతున్నారు. అతను ఆమెకి వద్దు..వద్దు అన్నకొద్దీ ముద్దు మీద ముద్దు పెడుతున్నాడు. ఆమె కిలకిలా నవ్వుతోంది. వాళ్ళిద్దర్నీ అలా చూస్తుంటే ధీరజ చెప్పింది నిజమే అనిపించిందతనికి. తనూ మగాడే! సాటి మగాడు చేస్తున్న పనిని తను మాత్రం ఎందుకు చెయ్యలేడు? అనుకున్నాడు. ఆ ఒక్క ప్రశ్నతో అతనిలోని పురుషాహంకారం, పట్టుదల మేల్కొన్నాయి.

"అయితే పెడతాను.." అంటూనే ఆమె దగ్గరికి జరిగి ధీరజ బుగ్గల మీద తన పెదవుల్ని ఆనించి వెచ్చగా చుంబించాడు.

ఆ కాస్తకే ధీరజ ఎంతో సిగ్గుపడిపోయి మరెంతగానో పరవశించిపోయింది. "మీకు అన్నీ వచ్చు. లేకపోతే ముద్దుని ఇంత అద్భుతంగా ఎలా ఇవ్వగలుగుతారు? మీరు చెప్పేవన్నీ అబద్ధాలే" అంది ఫినిషింగ్ టచ్‌లా.

అంతే! అక్కడితో విపిన్ ఆలోచనల్లో అనూహ్యమైన మార్పులొచ్చేశాయి. చాలాసేపు ఆ మాటల్నే మననం చేసుకుంటూ ఉండిపోయాడు.

"మీకు ఏవేవి ఎంతవరకూ వచ్చో ఒకసారి టెస్ట్ చేసి చూద్దామా?" భర్తకి దగ్గరగా వస్తూ అడిగింది ధీరజ.

ఆ ప్రశ్నకి అదిరిపడి తలెత్తి చూశాడు విపిన్. అతని కళ్లకి ఎదురుగా తెల్లచీరలో, మల్లెపూలతో, చిర్నవ్వుతో అరవిచ్చిన పెదవులతో ముగ్ధమనోహరంగా కనిపించింది ధీరజ. ఆ నవ్వులో 'దేనికీ భయపడొద్దు. దేనికీ జంకొద్దు. నువ్వు ఓడిపోయినా నిన్ను గెలిపించడానికి నీ వెనక నేనున్నాగా!' అన్న భావం. ఆమెనలా చూస్తూ అప్రయత్నంగా తలని నిలువునా తాటించాడు.

"ముద్దుతో పాఠం మొదలెడదాం...." అతని పక్కన కూర్చుంటూ అంది.

విపిన్ కాదనలేదు. భార్యకి దగ్గరగా జరిగి ఆమె బుగ్గ మీద చుంబించాడు. "మీ మీసాలు బుగ్గలమీద కితకితలు పెడుతున్నాయ్" అతని ఆశ్చర్యాన్ని గమనించి నవ్వుతూ చెప్పింది.

గమ్మత్తుగా అనిపించిందతనికి. చాలా బావున్నట్టూ అనిపించింది. మళ్లీ రెండో బుగ్గమీద చుంబించాడు.

"హా!..మళ్లీ కితకితలు.." తన రెండు చేతులూ అతని గుండెల మీద వేసి భర్తని వెనక్కి తొయ్యడానికి ప్రయత్నిస్తూ కిలకిలా నవ్వేసింది.

ఆమె వెనక్కి నెడుతూంటే అతనికి పంతం పెరిగింది. ఆమె నవ్వుతో అతన్లో ఉత్సాహం రెట్టింపయింది. ఇక ఆగాలనిపించక విజృంభించాడు. ధీరజ ఒళ్లంతా ముద్దులతో ముంచెత్తాడు. ఇక అంతకు మించి ముందుకి వెళ్లడానికి అతనికి ధైర్యం సరిపోలేదు. ఇంకా సంకోచం వీడని భర్త మానసికస్థితిని ఆమె అర్థం చేసుకోగలిగింది. 'ఇంకొంచెం ఓపిక పడితే ఈ విషయంలో విజయం నాదే...' అనుకుంది కూడా.

నిజంగానే ధీరజ ఓర్పుకీ, ఓపిగ్గా భర్త విషయంలో ఆమె చేసిన ప్రయత్నాలకీ ఫలితం దక్కింది. తను ఎదురుపడగానే భార్య సంభ్రమంతో తత్తరపడడం, తన సాన్నిధ్యంలో అంతులేని సంతోషాన్ని అనుభవిస్తూ సిగ్గుతో మొగ్గలా ముడుచుకుపోవడం, తను తాకిన క్షణంలో పులకరించడం, కౌగిట్లోకి తీసుకోగానే ఒదిగిపోవడం, ముద్దివ్వగానే పరవశించిపోవడం, తన నుంచీ ఇంకా 'ఏదో' ఆశిస్తున్నట్టుగా మెరుస్తున్న కళ్లతో, అదిరే పెదవులతో, చంచలమైన చూపులతో సందేశాలివ్వడం, ఇవన్నీ విపిన్‌లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. అప్పుడు పూర్తిగా తను మగాడిననే నమ్మకం, సమర్థుడిననే భావం కలిగాయతనికి.

ఆరోజు రాత్రి...ఆశగా తన కోసమే ఎదురు చూస్తూ, ఆతృతగా గదిలో పచార్లు చేస్తున్న భర్తని చూడగానే ధీరజకి చెప్పలేనంత సంతోషం కలిగింది. ఆటు తర్వాత అతని సామీప్యం ఆమెని మరో లోకానికి తీసుకెళ్లింది. స్వర్గం చూపించింది. వెచ్చని ఆ సాన్నిధ్యం వెన్నెల పందిట్లో పారిజాతసుమాల పాన్పుమీద పవళింపచేసింది. సుధల్ని కురిపించింది. మధువుని గ్రోలించింది. ఆత్మవిశ్వాసంతో కూడిన అతని సాంగత్యం, సంగమం ఆమెని మురిపించింది. అలసి సొలసి, భర్త గుండెల మీద తలాన్చి సేదతీరుతున్న క్షణాల్లో ఆమె సర్వలోకాల్నీ జయించిన జగద్విజేతలా ఫీలయింది. తెలియని తృప్తితో మరోసారి కనులు అరమోడ్పులవుతూండగా అతను పిల్చాడు.

"నేను...సమర్థుడినే కదూ!" ఆమె కళ్లలోకి చూస్తూ అదోలా అడిగాడు.

"ముమ్మాటికీ!" నమ్మకంగా చెప్పింది.

"ఇదంతా నీకెలా సాధ్యమైంది?" అతని సందేహం.

"ఇందులో నేను చేసిందేం లేదు. అంతా 'అదే' చేసింది. 'అదే' అన్న పదాన్ని వత్తిపలికింది.

"అదే...అంటే?" అడిగాడు.

"శృంగారం...దాని వల్ల అందరిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" ఠక్కున అంది.

ఆమె అభిప్రాయంతో ఏకీభవించలేనట్టు తల అడ్డంగా తిప్పాడతను.

"నేనొప్పుకోను. ఎందుకంటే నామీద నాకు నమ్మకం పోవడానికి కారణం అదే! ఒక్కమాటలో చెప్పాలంటే శృంగారం వల్ల అన్నీ అనర్థాలే..." ఆవేశంగా అన్నాడు.

"పొరపాటు! అక్రమమార్గంలో సాగించే శృంగారం వల్ల ఎన్ని అనర్థాలున్నాయో, సక్రమమైన శృంగారం వల్ల అన్ని ప్రయోజనాలూ ఉన్నాయి. ఆరోగ్యకరమైన శృంగారం మనిషికి మందు లాంటిది. మోతాదు మించనంతవరకూ అది ఆనందపు విందులందిస్తుంది. నిజానికి శృంగారం వల్ల కొన్ని అసాధ్యాలు సుసాధ్యాలవుతాయి. మరికొన్ని అసంతృప్తులు దూరమౌతాయి. అదంతా ఎందుకూ! మనుషులు బతికినంతకాలం ప్రపంచంలోని సంతోషమంతా తమ స్వంతమే అన్నంత ఉత్సాహంగా బతకడానికీ, ఆస్వాదించడానికీ అమృతానికి బదులుగా మానవులకి దేవుడిచ్చిన వరం... శృంగారం. పైగా మానవుడికి అసాధ్యమంటూ ఏదీ లేదు. అందునా మనిషికి దేవుడు మేధస్సనే అమ్ములపొదిని ఇచ్చాడు. అందులో అన్నిటితోపాటూ శృంగారమనే ఓ అస్త్రాన్నిచ్చాడు. ఆ సమ్మోహనాస్త్రాన్ని సమర్థవంతంగా ప్రయోగించగలగాలే కానీ దానివల్ల కాని పనంటూ ఏదీ లేదు. అందునా అందం ఆకర్షణ మంచి మనసు ఉన్న ఆడదాని చేతిలో ఇది నిజంగా ఓ అద్భుతాస్త్రమే. అందుకే దాన్నెప్పుడూ పవిత్రంగా చూసుకోవాలి. అవసరమైనంతమేరకే ఆస్వాదించాలి. అర్హత ఉన్నవాళ్లకే అందించాలి. వారినుంచే పొందాలి. లేకపోతే ఫలితాలు చాలా దారుణంగా ఉంటాయి. అచ్చం మీలాగా! సరి ఇప్పటికైనా ఒప్పుకుంటారా? 'నీ వెనక నేనున్నా' అంటూ మనిషికి ధైర్యం చెప్పేదీ, వెన్నుతట్టి ప్రోత్సహించేదీ శృంగారమేననీ దానివల్ల అన్నీ లాభాలేననీనూ" నవ్వుతూ అడిగింది ధీరజ.

సమ్మోహనంగా ఉన్న ఆమె నవ్వుని చూస్తూ నిలువునా తల తాటించాడు విపిన్. ☆

